మొహర్రం వేడుకల్లో బాలిక కిడ్నాప్

- విడిపోయిన తల్లి పనే అని కుటుంబ సభ్యుల ఆరోపణ

భాను (ఫైల్)

ఊట్కూర్, జూలై18: నారాయణపేట జిల్లా ఊట్కూర్‌లో మొహర్రం వేడుకల్లో ఓ బాలిక కిడ్నాప్‌నకు గురైంది. ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకున్నది. మండలంలోని మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన జంజర్ల రామ్మూర్తి కూతురు భాను (8) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. మండలకేంద్రంలో బుధవారం పీర్ల వేడుకలు చూసేందుకు పెద్దమ్మ బుజ్జమ్మతో వచ్చింది. జాతరలో గాజులు వేయించుకునేందుకు గ్రామానికి చెందిన మరికొందరితో పాటు పోలీస్ క్వార్టర్స్ మైదానంలోని దుకాణాల వద్దకు వెళ్లారు. కాసేపటికే బాలిక కనపడకుండా పోయింది. జాతరలో వెతికినా బాలిక ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించగా ముఖానికి చున్నీ ధరించి బాలికను ఓ మహిళ తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

బాలిక తల్లిపైనే అనుమానం..

బాలిక కిడ్నాప్‌నకు పాల్పడింది ఆమె సొంత తల్లి అయి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పదేండ్ల క్రితం మక్తల్ మండలం దాసర్‌పల్లికి చెందిన అంజమ్మను మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన రామ్మూర్తికిచ్చి పెళ్లి చేశారు. వీరికి ఇద్దరు (బాలు, భాను) సంతానం. భార్యాభర్తలకు మనస్పర్థలు రావడంతో రెండేళ్ల క్రితం అంజమ్మ తన ఇద్దరు పిల్లలను భర్త వద్దే వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమెనే బాలిక కిడ్నాప్‌నకు పాల్పడిందని భావిస్తున్నారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నవీద్‌ను తెలిపారు.

- గుట్టలు మాయం చేస్తున్న మైనింగ్ మాఫియా
- పీఆర్ఎల్ఐ క్రషర్ రాళ్లను కొల్లగొడుతున్న యజమానులు
- గుట్టుచప్పుడు కాకుండా తరలింపు
- అనుమతి లేకుండా రవాణా
- ప్రేక్షకపాత్ర పోషిస్తున్న అధికార యాంత్రంగం

పీఆర్ఎల్ఐ కాల్వ నుంచి తీసి ఉంచిన గ్రైనైట్‌ను పట్టపగలే కొల్లగొడుతున్న మైనింగ్ మాఫియా

'గుట్ట'కాయస్వాహా!

కొల్లాపూర్, జూలై 18 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో మైనింగ్ మాఫీయా రాజ్యమేలుతోంది. సహజ వనరులను పట్టపగలు దోచుకుంటున్నా సంబంధిత అధికారులు ప్రేక్షకప్రాత పోషిస్తున్నారు. పీఆర్ఎల్ఐ కాల్వలో బయటకు వచ్చిన గ్రానైట్‌ను అనుమతి లేకుండా అధికార పార్టీ నాయకులు నెంబర్లు లేని టిప్పర్లతో క్రషర్ మిషన్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఇదివరకే వాగులు, వంకల్లో అఖరికి పంటలు చేసుకుంటున్న భూముల్లో సైతం తవ్వకాలు జరిపి అనుమతి లేకుండా ఇసుకను డంప్ చేసి అక్రమ రవాణా చేశారు. అధికార యాంత్రంగం మాత్రం చూసిచడనట్లు ఉండటంతో పీఆర్ఎల్ఐ కాల్వ గుట్టలపై ఉన్న గ్రానైట్‌ను యథేచ్ఛగా దోచేస్తున్నారు. జీవో నెంబర్ 6 ప్రకారం చెరువులు, ప్రాజెక్టుల వద్ద అక్రమ మైనింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నార్లాపూర్ రిజర్వాయర్ పూర్తి కాలేదు. జిల్లేర్‌తిప్ప, సింగోటం చెరువులను రిజర్వాయర్లుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. రిజర్వాయర్ల నిర్మాణానికి గ్రానైట్ అవసరమున్న నేపథ్యంలో ముందస్తుగా గ్రానైట్ తీసుకెళ్లి డంప్ చేసుకుంటున్నారు. టిప్పర్లకు నెంబర్లు లేకుండా, మైనింగ్ అధికారుల అనుమతి లేకుండా యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు. అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

> **చర్యలు తీసుకుంటాం..**
>
> పీఆర్ఎల్ఐ కాల్వ వెంట ఉన్న గ్రానైట్, మట్టి తీసిన వారిపై చర్యలు తీసుకుంటాం. పీఆర్ఎల్ఐ కాల్వ కట్టపై మట్టి తీయడం, గ్రానైట్ తీయడం నిషేధం. విచారణ చేపట్టి కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటాం.
>
> **– శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ఎల్ఐ ఈఈ**



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

ఊరూరా వనమహోత్సవం నిర్వహించాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, జూలై 18 : ప్రతి గ్రామంలో వనమహోత్సవాలు నిర్వహించాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పాలెం రైతువేదిక వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపుతో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయన్నారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ రమేశ్‌బాబు, ఏవో నీతి, ఎంపీడీవో కతలప్ప, ఎంపీవో రాములునాయక్ ఉన్నారు.

పెబ్బేరులో ప్లాట్ల యజమానుల ధర్నా

పెబ్బేరు, జూలై 18: పెబ్బేరు పట్టణంలోని పలు వెంచర్లకు చెందిన ప్లాట్ల యజమానులు గురువారం తాసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బాధితుల కథనం ప్రకారం..మున్సిపాలిటీ పరిధిలోని 458 సర్వే నెంబరులో 20ఏండ్ల కిందట పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్లాట్లు విక్రయించారు. కానీ, ఇటీవల కొందరు వ్యక్తులు ఆ సర్వే నెంబరుతో పాటు 545, 555 నెంబర్లలోని భూమి మాఫీ ఇనాం కిందికి వస్తుందని ఆర్డీవో నుంచి ఓఆర్సీ తెచ్చారు. ఈ భూమిలో ప్లాట్లతో పాటు పలు వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి.

అధికారులు క్షేత్రస్థాయి లో విచారణ జరపకుండా మొత్తం 13.39 ఎకరాల భూమికి ఓఆర్సీ ఇవ్వడాన్ని నిరసిస్తూ ప్లాట్ల, భూముల యజమానులు తాసీల్దారు లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గ్రూప్-2 మాక్ టెస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 18: తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం టీజీపీఎస్సీ గ్రూప్-2 మాక్ టెస్ట్ నిర్వహిస్తామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఇందిర గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోపు DOCS.GOOGLE.COM వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మాక్ టెస్ట్‌ను ఆగస్టు 1, 2 తేదీల్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ భవనంలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో లేదా 94400 75553, 90525 22696 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

హామీలను అమలు చేయాలి

తిమ్మాజిపేట, జూలై 18 : ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలని, ప్రతి సంవత్సరం రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలని, చెరువు, కుంటలపై హక్కు మత్స్యకారులకు కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం తాసీల్దార్ మోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కావలి లక్ష్మణ్, డీఎఫ్‌సీఎస్ అధ్యక్షుడు ఈశ్వర్, జగన్, వెంకటయ్య, యాదయ్య, రాము, జంగయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి ముగ్గురికి గాయాలు

గోపాల్‌పేట, జూలై 18 : గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు గాయపడిన ఘటన మండలంలోని మున్ననూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సోడె వెంకటయ్య ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో గురువారం గ్రామానికి వచ్చిన గోపాల్‌పేట ఇండియన్ గ్యాస్ ఆటో డ్రైవర్ శంకర్‌కు సిండర్ లీక్ అవుతున్న విషయం చెప్పారు. ఇంట్లోకి వెళ్లి సిలిండర్ రెగ్యులేటర్ సరిచేసి వెళ్లిపోయాడు. ఈక్రమంలో వెంకటయ్య భార్య చిట్టెమ్మ స్టౌవ్ అంటించేందుకు అగ్గిపుల్ల వెలిగించగా అప్పటికే గ్యాస్ లీకేజీతో కావడంతో ఒక్కసారిగా మండలు రేగి సిలిండర్ పేలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం వీరిని వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ తరలించారు.

కృష్ణాతీరవాసులు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణానదిలో ప్రస్తుత వరద

కృష్ణ, జూలై 18: మండలంలోని కృష్ణాతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఏఎస్సై అన్నారు. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతోపాటు, నారాయణపూర్ డ్యాం గేట్లు ఎత్తడం వల్ల వరద వచ్చే అవకాశం ఉందన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జీవాలను మేపడానికి, చేపలవేటకు వెళ్లరాదని సూచించారు. అధికారులు, పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, వర్షం కారణంగా ఎవరికి ఇబ్బంది ఏర్పడినా గ్రామంలోని రెవెన్యూ సిబ్బందికి, పోలీస్ శాఖ డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

అనాథ మహిళకు వైద్యం చేయించిన ఎస్సై

వైద్యం కోసం మహిళపై వనపర్తికి తరలిస్తున్న ఎస్సై సురేశ్

అమరచింత, జూలై 18: పట్టణంలోని ముస్లిం కాంప్లెక్స్‌లో వారంరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న అనాథ మహిళకు వైద్యం చేయించి అమరచింత ఎస్సై మానవత్వం చాటుకున్నారు. స్థానిక యువకులు రాజశేఖర్, మహంకాళి శేఖర్ కథనం ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ వారంరోజులుగా ఇక్కడే తలదాచుకుంటుంది . అయితే ఆమె ఎడమ కాలికి బలమైన గాయం కావడంతో వైద్యం చేయించుకోకపోవడంతో ఇన్‌ఫెక్షన్ అయ్యి దుర్గంధం వెదజల్లుతున్నది. గురువారం అటుగా వెళ్తున్న ఎస్సై సురేశ్ గమనించి స్థానిక యువకులు, పోలీస్, మున్సిపాలిటీ సిబ్బంది తో కొత్త బట్టలను తెప్పించి మహిళల సాయంతో మార్పించి వైద్యులతో ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆమెను అంబులెన్స్‌లో వనపర్తి జిల్లా దవాఖానకు తరలించారు. దీంతో ఎస్సైను పలువురు పట్టణవాసులు అభినందించారు. పోలీస్ సిబ్బంది అప్సర్ ఉన్నారు.

వాయిద్య కళాకారుల పోస్టులు భర్తీ చేయాలి

పెబ్బేరు, జూలై 18 : రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఖాళీగా ఉన్న వాయిద్య కళాకారుల పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు దొడ్ల అనిల్ కుమార్, కార్యదర్శి పరమేశ్ నాయా డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ కళాకారుల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. అలాగే, పేద కళాకారులను గుర్తించి వయసుతో నిమిత్తం లేకుండా పింఛన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళాపోషకుడు వెంకటేశ్వరశర్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రంగస్వామి, నాగభూషణం, గోపాల్, రమేశ్ ఉన్నారు.

పీర్ల ఊరేగింపులో అపశృతి

పెంట్లవెల్లి, జూలై 18 : మండలంలోని గోపాలపురంలో పీర్ల పండుగలో అపశృతి చోటు చేసుకున్నది. గురువారం సాయంత్రం పీర్ల ఊరేగింపు నిర్వహిస్తుండగా.. వనపర్తి నుంచి వెళ్తున్న కొల్లాపూర్ డిపోకు చెందిన బస్సు కిందపడి మతిస్థిమితం లేని యువకుడు సత్యాలు (25) మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
దమ, రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన
33 to 35_DRM_W_HYB
తేదీ: 17.07.2024

దిగువ పనుల కోసం డివిజినల్ రైల్వే మనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 09.08.2024న 15.00 గం.ల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

1. టెండరు నం. 33_DRM_W_HYB. **పని పేరు:** GWD-RC సెక్షన్: గద్వాల మరియు రాయ్‌చూర్ స్టేషన్ల మధ్య ఇతర వివిధ ట్రాక్ పనులు మరియు భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన. **సుమారు విలువ:** రూ. 11291332/-, **బయానా:** రూ. 206500/-

2. టెండరు నం. 34_DRM_W_HYB. **పని పేరు:** SC-DHNE సెక్షన్: కి.మీ. 186/0-100 వద్ద Br. నం. 406A-1x12.20, కి.మీ. 51/600-700 వద్ద Br. నం. 115-1x11.60m కి.మీ. 29/900-30/0 వద్ద Br. నం. 78-3x11.89m కి.మీ. 8/800-900 (అప్ & డౌన్ లైన్లు) వద్ద Br. నం. 26-2x12.20m, కి.మీ. 5/700-800 (అప్ & డౌన్ లైన్లు) వద్ద Br. నం. 14-1x12.20m పై PSC స్లాబ్‌తో ప్రస్తుతం ఉన్న స్టీల్ గర్డర్ల రీప్లేస్‌మెంట్ (మొత్తం 11 స్పాన్లు), **సుమారు విలువ:** రూ. 53727169/-, **బయానా:** రూ. 418600/-

3. టెండరు నం. 35_DRM_W_HYB. **పని పేరు:** A) రైల్వే నిలయం బిల్డింగ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ 'A' బ్లాక్ వద్ద ఆడిటోరియంకు మరమ్మతులు. B) PFA/0/RN 'C' బ్లాక్ IIIవ అంతస్తు రైల్ నిలయంలో కన్‌స్ట్రక్షన్ అకౌంట్స్ కొరకు తాత్కాలిక వసతి నిర్మాణం. C) సెంట్రల్ హాస్పిటల్ వద్ద పార్కింగ్ లాట్స్ యొక్క నిర్మాణం మరియు బ్లాక్ నం. 99/2కు అభివృద్ధి. **సుమారు విలువ:** రూ. 21068440/-, **బయానా:** రూ. 255400/-

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్
A0882

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
దమ, రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

నెం. Y/C.79/Catg/Tenders/GMU-A1-C/2024-25
తేదీ: 16-07-2024

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లో A1 నుండి C కేటగిరి రైల్వే స్టేషన్ల వద్ద GMU క్రింద 17 ప్రదేశాల వద్ద కేటరింగ్ స్టాల్ కాంట్రాక్ట్స్ ఇచ్చుటకు IREPS ద్వారా రెండు ప్యాకెట్ల టెండర్స్ కోరుటకు సంబంధించి ఇ-టెండర్ ప్రకటన దిగువ ఇవ్వబడినది.

క్ర.సం.	స్టేషన్	యూనిట్ రకం	స్టేషన్ కేటగిరి	యూనిట్ నెం.	PF నెం.	జనరల్	టెండర్ ముగింపు తేది	టెండర్ ముగింపు తేది
1	KCC	FFJ	A1	GMU-002	1	GMU		
2	KCG	FFJ	A1	GMU 010	2/3	GMU		
3	KRNT	FFJ	A	GMU-001	1	GMU		
4	KRNT	TS	A	GMU-005	1	GMU		
5	KRNT	TS	A	GMU-006	2/3	GMU		
6	KRNT	TS	A	GMU-007	2/3	GMU		
7	NZB	TS	A	GMU-001	1	GMU		
8	NZB	TS	A	GMU-008	2/3	GMU-WOMEN		
9	NZB	TS	A	GMU-009	2/3	GMU		
10	MBNR	TS	B	GMU-001	1	GMU		
11	MBNR	TS	B	GMU-008	2/3	GMU	07/08/2024	16:00
12	RSK	TS	B	GMU-001	1	GMU-WOMEN		
13	RSK	TS	B	GMU-003	1	GMU-WOMEN		
14	KMC	TS	B	GMU-002	2/3	GMU		
15	HPG	TS	C	GMU-001	1	GMU-WOMEN		
16	JGD	TS	C	GMU-001	02	GMU-WOMEN		
17	YKA	TS	CC	GMU-001	02	GMU		

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్/హైదరాబాద్
A0885

ఇన్ఫీ జోష్..

బెంగళూరు, జూలై 18: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సంస్థ రూ.6,368 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.5,945 కోట్ల లాభంతో పోలిస్తే ఏడు శాతం వృద్ధిని కనబరచగా...వరుస త్రైమాసికాలతో పోలిస్తే మాత్రం 20 శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి 3-4 శాతం స్థాయిలో ఉండనున్నట్లు గైడెన్స్‌లో పేర్కొంది. గతంలో 1-3 శాతం మధ్యలో ఉంటుందని అంచనావేసిన విషయం తెలిసిందే. సంస్థ ఆదాయం రూ.37,933 కోట్ల నుంచి రూ.39,315 కోట్లకు చేరుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 15 వేల నుంచి 20 వేల మంది ఫ్రెషర్లను నియమించుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. వ్యాపార వృద్ధిని బట్టి ఈ స్థాయిలో తీసుకోనున్నట్లు పేర్కొంది. మరోవైపు సంస్థలో ఉద్యోగుల సంఖ్య 6 శాతం తగ్గి 3,15,332లకు పడిపోయారు. ఏడాది క్రితం ఇది 3,36,294గా ఉన్నారు. మార్చి త్రైమాసికంలో ఉన్న 3,17,240 మందితో పోలిస్తే స్వల్పంగా తగ్గారు.

ఐటీ ఉద్యోగులకు నిరాశే

జీతాల పెరుగుదల అంతంతే • టాప్ కంపెనీల్లో వృద్ధి శాతం సింగిల్ డిజిటే

బెంగళూరు, జూలై 18: సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం (2023-24) నిరాశనే మిగిల్చింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాలు సిబ్బంది జీతాలను రెండంకెల స్థాయి వృద్ధిలో పెంచిన ప్రధాన ఐటీ రంగ సంస్థలు.. గత ఆర్థిక సంవత్సరం మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశాయి మరి. దేశంలోని టాప్-5 ఐటీ కంపెనీల్లో మూడింట్లో వ్యయ నియంత్రణ చర్యలు స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం. ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయా సంస్థలకు ఖర్చుల కట్టడి తప్పట్లేదు. ఇందులోభాగంగానే ఉద్యోగులకు వార్షిక వేతనాల పెంపులో కోత పెడుతున్నాయి. దీంతో మెజారిటీ ఐటీ ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 5 శాతం నుంచి 9 శాతం మేరకే సాలరీల్లో ఇంక్రిమెంట్లు దక్కాయి.

సగటున జీతాల పెంపు %	TCS*	Infosys*	HCL*	Wipro**	TechM*
FY24	7-9	9	NA	9.4	5.6
FY23	6-9	9.9	5.1	13.4	6
FY22	10.5	14.6	6.8	10.4	5.2
FY21	6.4	6	4	10	0.3

దిగ్గజ సంస్థల్లో..

దేశీయ ఐటీ రంగ సంస్థల్లో రెండో అతిపెద్ద సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో గత ఆర్థిక సంవత్సరం ఉద్యోగుల జీతాలు సగటున 9 శాతమే పెరిగాయి. ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్‌లోనైతే 7-9 శాతమే. విప్రో విషయానికొస్తే.. 2023-24లో 9.4 శాతంగా ఉంటే.. టెక్ మహీంద్రాలో 5.6 శాతమే. కాగా, కరోనా ప్రభావం ఉన్నప్పటికీ 2021-22లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు తమ ఉద్యోగుల జీతాలకు రెండంకెల స్థాయిలో పెంపు శాతాన్నిచ్చాయి. టెక్ మహీంద్రా 5.2 శాతం, హెచ్‌సీఎల్ 6.8 శాతం తోనే సరిపెట్టాయి.

ప్రతికూలతల వల్లే..

భారీ సంఖ్యలో ఉద్యోగులు, పెరుగుతున్న వ్యాపార ఖర్చులు.. భారతీయ ఐటీ రంగాన్ని దెబ్బతీస్తున్నట్టు రిక్రూట్‌మెంట్ కన్సల్టెన్సీ మిషెల్ పేజ్ ప్రతినిధి ప్రస్నా ఉపాధ్యాయ్ అన్నారు. సంస్థాగత ఆదాయం-లాభాలు తగ్గడంతో దానికి తగ్గట్టుగానే పొదుపు మంత్రం జపిస్తున్నాయన్నారు. ఇక ప్రవేశ స్థాయిలో ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల లభ్యత లేకపోవడం కూడా సమస్యగా మారిందని చెప్పారు. కాగా, సంక్లిష్టమైన సాంకేతిక నైపుణ్యాలను కలిగిన ఉద్యోగులకు 12 నుంచి 15 శాతం సగటున సాలరీలు పెరుగుతున్నట్టు రాండ్‌స్టడ్ డిజిటల్ ఇండియా ఎండీ మిలింద్ షా తెలిపారు. ఆయా సంస్థలు డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తుండటంతో ప్రతిభావంతులకు సహజంగానే పెద్దపీట దక్కుతున్నదని తెలియజేశారు. వారి అవసరాలు బాగా ఉండటంతోనే జీతాలు అంతలా పెరుగుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ఏఐ, ఎంఎల్, సైబర్‌సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ విభాగాల్లో నిపుణులకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.

ముమ్ముందూ తిప్పలే

దేశ, విదేశాల్లో నెలకొన్న ఆర్థిక మందగమనం ఛాయలు.. భారతీయ ఐటీ కంపెనీలకు ముమ్ముందు మరిన్ని ఇబ్బందులను సృష్టించగలవన్న అభిప్రాయాలు ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లో ఆర్థిక సంక్షోభపు పరిస్థితులు.. దేశీయ ఐటీ కంపెనీల ఆదాయానికి ఇప్పటికే గండి కొడుతున్నాయని వారు గుర్తుచేస్తున్నారు. అందుకే భారీగా ఉద్యోగ కోతలు, అంతంతమాత్రంగా జీతాల పెంపులని ఐటీ రంగ నిపుణులు ప్రస్తుత సరళిని విశ్లేషిస్తున్నారు. అగ్ర దేశాల రక్షణాత్మక ధోరణులు, వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు కూడా ఆర్థిక వ్యవస్థల్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు మారకపోతే ఐటీయేగాక అన్ని రంగాల మనుగడకు ముప్పేనని హెచ్చరిస్తుండటం గమనార్హం.

వాణిజ్య

రూపాయే..

ముంబై, జూలై 18: దేశీయ కరెన్సీ రికార్డు స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్-రుపీ ఎక్స్చేంజ్ రేటు 5 పైసలు కరిగిపోయి 83.63 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడంతో డాలర్‌కు అనూహ్యంగా మద్దతు లభించింది. దీంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. 83.57 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇంట్రాడేలో 83.55 గరిష్ఠ స్థాయిని తాకింది. ఒక దశలో 83.66 చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకిన విలువ చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే ఐదు పైసలు తరిగిపోయి 83.57 వద్ద స్థిరపడింది.

అరబిందో 750 కోట్ల బైబ్యాక్!

హైదరాబాద్, జూలై 18: ప్రముఖ ఫార్మా సంస్థ అరబిందో ఫార్మారూ.750 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. ఇందుకుగాను కంపెనీ బోర్డు సమావేశమై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షేరుకు రూ.1,460 చొప్పున 51,36,986 షేర్లను బైబ్యాక్ చేయనుండటంతో 0.88 శాతం వాటా పెరగనున్నది. ప్రస్తుతం సంస్థలో ప్రమోటర్లకు 51.8 శాతం వాటా ఉండగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు 16.73 శాతం, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లకు 19.17 శాతం వాటా ఉన్నది.

81 వేల పైకి సెన్సెక్స్

మరో మైలురాయిని అధిగమించిన సూచీ

ముంబై, జూలై 18: దేశీయ స్టాక్ మార్కెట్లు మరో మైలురాయిని అధిగమించాయి. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న సూచీలు గురువారం మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తొలిసారిగా 81 వేల మైలురాయిని అధిగమించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్ చరిత్రలో ఈ రికార్డును అధిగమించడం ఇదే తొలిసారి కావడం విశేషం. మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 626.91 పాయింట్లు అందుకొని 81,343.46 పాయింట్ల వద్ద స్థిరమైంది. బలహీనంగా ప్రారంభమైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో రివ్వున ఎగిశాయి. ఐటీ రంగ సంస్థలు అంచనాలకుమించి రాణిస్తుండటంతో మదుపరులు ఈ షేర్లను కొనుగోలు చేయడానికి ఎగబడటంతో ఇంట్రాడేలో 800 పాయింట్లకు పైగా ఎగబాకింది. చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. మరో సూచీ నిఫ్టీ ఒక దశలో 220 పాయింట్లకు పైగా బలపడ్డ సూచీ చివర్లో 187.85 పాయింట్లు అందుకొని 24,800.85 వద్ద స్థిరపడింది.

- టీసీఎస్ 3.33 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. ఇన్ఫోసిస్ 1.93 శాతంతో పాటు బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌యూఎల్, హెచ్‌సీఎల్, ఎస్బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ షేర్లు లాభాల్